ChimataMusic.com

# విరించినై విరచించితిని ఈ కవనం..

**చిత్రం: సిరివెన్నెల (1986)**

**పాడినవారు: S P బాలు, P సుశీల**

**గీత రచయిత: సీతారామశాస్త్రి**

**సంగీతం: K V మహదేవన్**

---

**పల్లవి:**

అతడు:  విధాత తలపున ప్రభవించినది అనాది జీవన వేదం.. ఓం..

ప్రాణనాడులకు స్పందననొసగిన ఆది ప్రణవ నాదం.. ఓం..

కనుల కొలనులో ప్రతిబింబించిన విశ్వరూప విన్యాసం..

ఎద కనుమలలో ప్రతిధ్వనించిన విరించి, విపంచి గానం!!

ఆ అ.. ఆ అ ఆ..

సరస స్వర సుర ఝరీ గమనమౌ సామవేద సారమిది..

సరస స్వర సుర ఝరీ గమనమౌ సామవేద సారమిది..

నే పాడిన జీవన గీతం.. ఈ గీతం!!

ఆమె: విరించినై విరచించితిని ఈ కవనం..

విపంచినై వినిపించితిని ఈ గీతం..!!

**చరణం 1:**

ప్రాగ్దిశ వేణియ పైన, దినకర మయూఖ తంత్రుల పైన..

జాగృత విహంగ తతులే వినీల గగనపు వేదిక పైన!!

ప్రాగ్దిశ వేణియ పైన, దినకర మయూఖ తంత్రుల పైన..
జాగృత విహంగ తతులే వినీల గగనపు వేదిక పైన!!

పలికిన కిలకిల ధ్వనముల స్వరగతి జగతికి శ్రీకారము కాగా..
విశ్వకార్యమునకిది భాష్యముగా!!

విరించినై విరచించితిని ఈ కవనం..
విపంచినై వినిపించితిని ఈ గీతం..!!

## <u>చరణం 2:</u>

జనించు ప్రతి శిశు గళమున పలికిన జీవన నాద తరంగం..
చేతన పొందిన స్పందన ధ్వనించు హృదయ మృదంగధ్వానం!!

జనించు ప్రతి శిశు గళమున పలికిన జీవన నాద తరంగం..
చేతన పొందిన స్పందన ధ్వనించు హృదయ మృదంగధ్వానం!!

అనాది రాగం ఆది తాళమున అనంత జీవన వాహినిగా..
సాగిన సృష్టి విలాసమునే!!

విరించినై విరచించితిని ఈ కవనం..
విపంచినై వినిపించితిని ఈ గీతం..!!

**అతడు:** నా ఉఛ్వాసం కవనం.. నా నిశ్వాసం గానం..

సరస స్వర సుర ఝరీ గమనమౌ సామవేద సారమిది..
నే పాడిన జీవన గీతం.. ఈ గీతం!!